# మన బలగం

సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

11-12-2024 బుధవారం పేజీలు 4 www.manabalagam.com




# పంచాయతీ ఎన్నికలకు పటిష్ట చర్యలు

## నిర్మల్ జిల్లాలో 400 జీపీలు, 3368 వార్డుల్లో 3368 పోలింగ్ కేంద్రాలు

- మొత్తం 4,46,219 మంది ఓటర్లు
- అభ్యంతరాలుంటే సమర్పించాలి
- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లాస్థాయి సమావేశం
- ఈవీఎం గోదాం పరిశీలన

*నిర్మల్, డిసెంబర్ 10 (మన బలగం) :* పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో సవరించిన ఓటరు జాబితా ప్రకారము నాలుగు కొత్త గ్రామ పంచాయతీలు కలుపుకొని మొత్తం 400 గ్రామపంచాయతీలో 3368 వార్డుల్లో 3368 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. పెరిగిన కొత్త గ్రామ పంచాయతీలలో ఖానాపూర్ మండలంలోని రంగపేట, కడెం మండలం న్యూ ధర్మాజీపేట, తానూర్ మండలం కళ్యాణి, కుబీర్ మండలం రాంసింగ్ తాండ గ్రామాలు

మిగతా 2 లో

# అభ్యంతరాలను రేపటిలోగా సమర్పించాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- 17న పోలింగ్ కేంద్రాల తుది ప్రచురణ
- పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష



*మనబలగం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:* గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం గుర్తించిన పోలింగ్ కేంద్రాలపై ఉన్న అభ్యంతరాలను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు డిసెంబర్ 12 లోపు సమర్పించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీక్ష నిర్వహించారు.

మిగతా 2 లో

# సీఎం కప్ పోటీలు ప్రారంభం

- ధర్మపురి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహణ
- ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం స్వాగతం

*ధర్మపురి, డిసెంబర్ 10 (మన బలగం) :* స్పోర్ట్స్ అథారటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిఎం కప్ లో భాగంగా ధర్మపురి పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు,పాఠశాల ఉపాధ్యాయ బృందం పెద్ద ఎత్తున ఎమ్మెల్యే కి స్వాగతం పలికి,క్రీడలు జరిగే మూడు రోజుల పాటు విద్యార్థులకు భోజనాన్ని ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం

మిగతా 2 లో

# కొత్తగా కేసులు పెట్టలేదు

- అపోహలు, అసత్య ప్రచారాలను నమ్మొద్దు
- జిల్లా ఎస్పీ జి.జానకి షర్మిల

*నిర్మల్, డిసెంబర్ 10 (మన బలగం):* నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండలం గుండంపెల్లి, దిలావర్ పూర్ గ్రామాల మధ్యలో నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమ విషయంలో కొత్తగా ఎలాంటి కేసులు నమోదు చేయలేదని జిల్లా ఎస్పీ జానకి షర్మిల స్పష్టం చేసారు. గత నెలలో ఆందోళన జరిగిన

మిగతా 2 లో



# ఇసుక రీచ్ లను గుర్తించాలి

## జిల్లా స్థాయి సాండ్ కమిటీ మీటింగ్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



మనబలగం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి: ప్రభుత్వ నిర్మాణ, స్థానిక, వాణిజ్య అవసరాలకు ఇసుక రీచ్‌లు గుర్తించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. డిస్ట్రిక్ట్ లెవెల్ సాండ్ కమిటీ మీటింగ్ కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవో నెంబర్ 3, టీజీ ఎండీసీ లక్ష్యం తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లాలో ఇసుక రీచ్‌లు ఎన్ని ఉన్నాయో ఆరా తీశారు. ప్రస్తుతం క్యూబిక్ మీటర్ ఇసుకకు రూ.100 ఉండగా, రూ.160కి పెంచాలని కమిటీలో ప్రతిపాదనలు చేశారు. చెక్ డ్యాంల నిర్మాణాలకు ఇబ్బంది లేకుండా ఇసుక తీయాలని ఆదేశించారు. పీసీబీ ఇతర శాఖల సమన్వయంతో ఇసుక తరలించాలని సూచించారు. సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, మైనింగ్ అధికారి క్రాంతి కుమార్, డీఆర్డీవో శేషాద్రి, డీటీవో లక్ష్మణ్, జిల్లా ఇరిగేషన్ అధికారి అమరేందర్ రెడ్డి, సర్వే ఏడీ వినయ్ కుమార్, మిషన్ భగీరథ ఈఈ జానకి పాల్గొన్నారు.

# అరుణాచల గిరిప్రదక్షిణ




ఆర్మూర్, డిసెంబర్ 10 (మన బలగం) : ఆర్మూర్ ఆర్టిసి డిపో ఆధ్వర్యంలో ఈనెల 13న బస్సు బయలు దేరును. అరుణాచలం గిరి ప్రదక్షిణ, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, జోగులాంబ, దేవాలయాలను దర్శించుకునే సదుపాయం అందుబాటులోకి తెచ్చారు. మూడు రోజులు నాలుగు దేవాలయాలు దర్శించుకోవచ్చు. టికెట్ ధర పెద్దలకు 4200 రూపాయలు, పిల్లలకు 3600 రూపాయలు, కావున ఆసక్తి గల భక్తులు మోహన్, 9705008699, 7382843477, నంబర్లకు ఫోన్ చేసి టికెట్ రిజర్వేషన్ చేసుకోగలరు.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో లో విషాదం

## అనారోగ్యంతో భవనం పై నుండి దూకి వ్యక్తి ఆత్మహత్య

నిజామాబాద్, డిసెంబర్ 10 (మన బలగం) : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ లో విషాదకరమైన సంఘటన మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగి జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు.. నగర శివారులోని నాగారం ప్రాంతానికి చెందిన చాట్ల లక్ష్మణ్(50) గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ నాలుగు రోజుల క్రితం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరాడు. మంగళవారం ఉదయం భవనం పైఅంతస్తు నుంచి దూకడంతో గాయాలతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతిచెందాడు. వెంటనే ఆస్పత్రి సిబ్బంది వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు.. వెంటనే ఒకటో టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మణ్ ఇక తనకు వ్యాధి నయం కాదన్న ఆవేదనతో ఈ దుర్ఘటనకు పాల్పడినట్లు తెలిసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతదేహాన్ని చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురికి తరలించారు. ఈ సంఘటనతో మృతిని బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు.



# సీఎం కప్ పోటీలు ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి**

మీడియాతో mla మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలోని క్రీడాకారుల నైపుణ్యాలను వెలికితీసి ప్రపంచ స్థాయి క్రీడాకారులగా తీర్చిదిద్దేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ పోటీలను నిర్వహిచడం జరుగుతుందని, ధర్మపురి పట్టణంలోనీ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సీఎం కప్ పోటీలను ప్రారంభించాడం చాలా సంతోషంగా ఉందని,గత ప్రభుత్వం క్రీడల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం చూపిందని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపట్టామని,చాలా ఏళ్లుగా పిఈటీ లుగా విధులు నిర్వర్తిస్తున్న వారిని పిడీలుగా అప్ గ్రేడ్ చేశామని,త్వరలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో శిధిలావస్థలో ఉన్న పురాతన భవనాన్ని తొలగిస్తామని,ఇటీవల మంజూరైన ఇంటిగ్రేటెడ్ కళాశాల భవనంతోపాటు, ఐటీఐ కళాశాల భవనానికి మంత్రి శ్రీధర్ బాబు తో కలసి త్వరలో భూమి పూజ చేస్తామని,నియోజకవర్గంలో విద్యార్తుల క్రీడలు మరియు విద్యకు సంబంధించిన విషయంలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తి లేదని,క్రీడాకారులకు బోజన సదుపాయం అవసరం ఉంటే నా దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



**108 అంబులెన్స్ ప్రారంభం**

వెల్గటూర్, డిసెంబర్ 10 (మన బలగం): వెల్గటూర్ మండలానికి మంజూరైన 108 అంబులెన్సును మంగళవారం వెల్గటూర్ సివిల్ ఆసుపత్రి వద్ద ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా వైద్యాధికారులు, మండల నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ వైద్యాధికారులు అంబులెన్సు సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ధర్మపురిలో మాతా శిశు ఆసుపత్రి, జిల్లా సివిల్ ఆసుపత్రిలో ఐసీయూ యూనిట్‌ను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు తిమ్మాపూర్ లో వైద్య శిబిరం

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 10 (మన బలగం): తిమ్మాపూర్‌లో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటుచేస్తున్నట్లు మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తిమ్మాపూర్ గ్రామ ప్రజలకు ప్రతిమ ఫౌండేషన్, ప్రతిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధి కమిటీ సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో శిబిరం కొనసాగుతుందన్నారు. సాధారణ వైద్యం (జనరల్ మెడిసిన్), సాధారణ శస్త్రచికిత్స (జనరల్ సర్జరీ), ఎముకల వైద్య నిపుణులు (ఆర్థోపెడిక్), కంటి వైద్య నిపుణులు (ఆప్తల్ మాలజి), స్త్రీల సంబంధిత వైద్య నిపుణులు (గైనకాలజి), చిన్నపిల్లల వైద్య నిపుణులు (పిడియట్రిషన్), చర్మ వ్యాధుల వైద్య నిపుణులు (డెర్మటాలజీస్ట్) సేవలందిస్తారని తలిపారు. వైద్య సేవలు అవసరమైతే ప్రతిమ హాస్పిటల్, నగునూర్, కరీంనగర్‌కు బస్‌లో తీసుకెళ్ళి చికిత్సలు అందిస్తారని వెల్లడించారు. క్యాంప్‌లో పరీక్షలు ఫ్రీగా చేస్తారని, రానివి 50% డిస్కౌంట్ ఇస్తారని, మందులు మాత్రం కొనుక్కోవాలని సూచించారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాచారం కోసం 97011 94697,94411 64416 నెంబర్లకు సంప్రదించాలని మాజీ ఎంపీపీ తెలిపారు.





# విలువలతో కూడిన విద్యయే శిశు మందిరాల లక్ష్యం

ముధోల్, డిసెంబర్ 10 (మన బలగం): ముధోల్ మండల కేంద్రంలోని తహసిల్ రోడ్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల పోషకులకు మంగళవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు 169 మంది పోషకులకు గాను 132 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల నృత్యాలు ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పోషకులు మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తూ నైతిక విలువలతో పాటు సంస్కారాన్ని నేర్పిస్తున్న శిశు మందిరంలో తమ పిల్లలు చదవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో శ్రీ సరస్వతీ విద్యా పీఠం నిర్మల్ జిల్లా కార్యదర్శి షోలాపూర్ రాజేశ్వర్, పాఠశాల సమితి ఉపాధ్యక్షులు ముత్యాల కిషన్, ప్రధానాచార్యులు సారథి రాజు పాల్గొని పోషకులకు మార్గదర్శనం చేశారు.

MANA BALAGAM
మన బలగం
సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

## సాలిడ్ కమ్ బ్యాక్ కోసం సమంత ప్లానింగ్.!

ఒకప్పుడు స్టార్ లీగ్‌లో కనిపించిన.. ఈ మధ్య స్లో అయ్యారు. హెల్త్ ఇష్యూస్ కారణంగా బ్రేక్ తీసుకున్న ఈ బ్యూటీ తరువాత బాలీవుడ్ మీద ఫోకస్ చేస్తున్నారు. ఎక్కువగా డిజిటల్ ప్రాజెక్ట్స్ మీదే దృష్టి పెట్టిన సమంత, అందులోనూ యాక్షన్ రోల్స్‌కే ఇంపార్టెన్స్ ఇస్తున్నారు. ఆల్రెడీ రిలీజ్ అయిన షోస్‌తో పాటు సెట్స్ మీద ఉన్న ప్రాజెక్ట్స్ లోనూ అలాంటి క్యారెక్టర్స్ ప్లే చేస్తున్నారు. సమంత ఇమేజ్‌ను పూర్తిగా మార్చేసిన ప్రాజెక్ట్ ది ఫ్యామిలీ మ్యాన్ 2. ఒకప్పుడు స్టార్ లీగ్‌లో కనిపించిన.. ఈ మధ్య స్లో అయ్యారు. హెల్త్ ఇష్యూస్ కారణంగా బ్రేక్ తీసుకున్న ఈ బ్యూటీ తరువాత బాలీవుడ్ మీద ఫోకస్ చేస్తున్నారు. ఎక్కువగా డిజిటల్ ప్రాజెక్టస్ మీదే దృష్టి పెట్టిన సమంత, అందులోనూ యాక్షన్ రోల్స్‌కే ఇంపార్టెన్స్ ఇస్తున్నారు. ఆల్రెడీ రిలీజ్ అయిన షోస్‌తో పాటు సెట్స్ మీద ఉన్న ప్రాజెక్ట్స్ లోనూ అలాంటి క్యారెక్టర్స్ ప్లే చేస్తున్నారు. సమంత ఇమేజ్‌ను పూర్తిగా మార్చేసిన ప్రాజెక్ట్ ది ఫ్యామిలీ మ్యాన్ 2. అప్పటి వరకు సౌత్ సినిమాల్లో జస్ట్ గ్లామర్ హీరోయిన్‌గా మాత్రమే ఉన్న సామ్, ఈ షోలో బోల్డ్ సీన్స్‌తో పాటు యాక్షన్ సీన్స్‌లోనూ నటించారు. నార్త్ ఎంట్రీలో యాక్షన్ ఇమేజ్ సమంతకు బాగానే హెల్ప్ అయ్యింది. అందుకే అదే టీమ్‌తో వరుస ప్రాజెక్ట్స్ చేస్తున్నారు సామ్. ఆల్రెడీ ది ఫ్యామిలీ మ్యాన్ 3లోనూ సమంత కనిపించబోతున్నారన్న హింట్ ఇచ్చారు మేకర్స్. ది ఫ్యామిలీ మ్యాన్ 2 తెరకెక్కించిన రాజ్ అండ్ డీకేనే, రీసెంట్‌గా రిలీజ్ అయిన సిటాడెల్ హనీ బన్నీకి కూడా దర్శకులు. హాలీవుడ్‌లో సూపర్ హిట్ అయిన సిటాడెల్‌ను ఇండియన్ నేటివిటికీ తగ్గట్టుగా మార్చి తెరకెక్కించారు రాజ్ అండ్ డీకే. ఈ షోలో ఏజెంట్‌గా యాక్షన్ రోల్‌లోనే కనిపించారు. ప్రజెంట్ రక్త బ్రహ్మాండ్ అనే భారీ వెబ్ సిరీస్‌ను రూపొందిస్తున్నారు రాజ్ అండ్ డీకే. పీరియాడిక్ జానర్‌లో తెరకెక్కుతున్న ఈ సిరీస్‌లో ఆదిత్యరాయ్ కపూర్, అలీ ఫజల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ షోలో సమంత యువరాణిగా కీలక పాత్రలో నటించబోతున్నారు.అంతేకాదు ఇందులోనూ యాక్షన్ రోలే ప్లే చేస్తున్నానని చెప్పారు సామ్. దీంతో సామ్ ఇక రెగ్యులర్ గ్లామర్ రోల్స్‌కు గుడ్ బై చెప్పేసినట్టేనా అన్న డిస్కషన్ జరుగుతోంది.





## రష్మికలో ఏదో తెలియని శక్తి ఉంది

రాహుల్ రవీంద్రన్ తాజాగా రష్మికను గర్ల్ ఫ్రెండ్‌గా చూపించాడు. గర్ల్ ఫ్రెండ్ టీజర్‌లో రష్మిక చాలా కొత్తగా, పాజిటివ్‌గా కనిపించింది. రష్మిక చాలా సటిల్డ్‌గా కనిపించింది. చాలా వరకు ఆమె అల్లరి చేసే పాత్రలు, చిన్న పిల్లల్లా ఎక్స్‌ట్రాలు చేసే కారెక్టర్లనే పోషించింది. కానీ ఓ హుందాతనం ప్రదర్శించి, సైలెంట్‌గానే ప్రభావం చూపించే పాత్రలను పోషించలేదు. కానీ ఈ గర్ల్ ఫ్రెండ్ పాత్ర అలాంటిదే అనిపిస్తోంది. రష్మికపై రాహుల్ వేసిన ట్వీట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. రష్మిక ప్రస్తుతం నేషనల్ వైడ్‌గా హాట్ టాపిక్ అయిన సంగతి తెలిసిందే. పుష్ప 2లో ఆమె నటన కొందరికి నచ్చలేదు. మరి కొందరికి చాలా నచ్చింది. రష్మిక యాక్టింగ్ మీద ఎప్పుడూ భిన్న రకాలుగా కామెంట్లు వస్తూనే ఉంటాయి. ఇక పుష్ప 2లో కొన్ని సీన్లు బాగా లేవని, ఇంకొన్ని సీన్లలో రష్మిక నిజంగానే బాగా యాక్ట్ చేసిందని అంటున్నారు. అలా యానిమల్, పుష్ప 2 చిత్రాలతో నేషనల్ వైడ్‌గా రష్మిక అందరినీ ఆకట్టుకునే ప్రయత్నం అయితే చేసింది. ఇప్పుడు రష్మిక గర్ల్ ఫ్రెండ్ అంటూ అందరినీ పలకరించింది.గర్ల్ ఫ్రెండ్ టీజర్‌ను విజయ్ దేవరకొండ రిలీజ్ చేశారు. కేవలం రిలీజ్ చేయడమే కాకుండా టీజర్‌కు వాయిస్ ఓవర్ కూడా ఇచ్చాడు. ఇక విజయ్ వాయిస్ ఓవర్‌లో చెప్పిన కవిత్వం, రష్మిక పరిచయం అదిరిపోయింది. రష్మిక చాలా కామ్‌గా కనిపిస్తూనే చాలానే ఇంపాక్ట్ క్రియేట్ చేసింది. రష్మిక ఇంత సైలెంట్‌గా ఉండి.. ప్రభావం చూపించిన సీన్లు ఇవే అయి ఉంటాయి. ఆ ఒక్క మూవీతో అటు రుహానీ, ఇటు సుశాంత్ కెరీర్‌లు ఊపందుకున్నాయి. దర్శకుడిగా, రైటర్‌గా రాహుల్‌కు మంచి పేరుని తీసుకొచ్చింది. కానీ తరువాత చేసిన మన్మథుడు 2 చిత్రం దారుణంగా విమర్శల్ని ఎదుర్కొంది. అందుకే రాహుల్ మళ్లీ చాలా గ్యాప్ తీసుకున్నాడు. తన స్టైల్లో ఓ డిఫరెంట్ లవ్ స్టోరీని రూపొందించాడనిపిస్తోంది. ఈ క్రమంలో గర్ల్ ఫ్రెండ్ సినిమాలో రష్మిక నటన, ఆమె అప్పియరెన్స్ గురించి మాట్లాడాడు. ఆమెను ట్యాగ్ చేసి ఈ ట్వీట్ వేయడం లేదు.. అలా చేస్తే ఏదో హైప్ చేసేందుకు వేసినట్టు అవుతుంది.. ఆమెలో ఏదో తెలియని శక్తి ఉంది.. అదే ఆమెను ఇంతలా వెలిగేలా చేస్తోంది.. ఆమె నటన, ఆమె యాటిట్యూడ్ ఇలా అన్నీ కూడా ఆమెతో పని చేసే దర్శకులకు ఓ వరం అంటూ రాహుల్ రవీంద్రన్ ట్వీట్ వేశాడు.